# ప్రజ్ఞాపారమిత సూత్రాలు.. ప్రాచీన ఆధారాలు

**సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ జనరల్ స్టడీస్**

**జూలై 23 తరువాయి..**



**12. భారత ప్రభుత్వ చట్టం 1935కి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. ఇది బ్రిటిష్ ఇండియన్ ప్రావిన్సెస్, ప్రెసిడెన్సీ స్టేట్స్ యూనియన్ ఆధారంగా అఖిల భారత సమాఖ్య స్థాపనకు అందించింది
2. రక్షణ, విదేశీ వ్యవహారాలు సమాఖ్య శాసనసభ నియంత్రణలో ఉన్నాయి

**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1 లేదా 2 కాదు
**సమాధానం: ఎ**

**వివరణ**
**స్టేట్‌మెంట్ 1 సరైనది:** భారత ప్రభుత్వ చట్టం 1935 బ్రిటిష్ ఇండియన్ ప్రావిన్సులు, ప్రెసిడెన్సీ స్టేట్స్ రెండింటినీ కలిగి ఉండే అఖిల భారత సమాఖ్యను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అయితే సంస్థానాధీశుల నుంచి వ్యతిరేకత కారణంగా ఈ సమాఖ్య ఎప్పుడూ ఏర్పడలేదు.
**స్టేట్‌మెంట్ 2 తప్పు:** రక్షణ, విదేశీ వ్యవహారాల సమాఖ్య శాసనసభ నియంత్రణలో లేదు. బదులుగా ఈ సబ్జెక్టులు గవర్నర్ జనరల్ నియంత్రణలో ఉండే రిజర్వ్‌డ్ సబ్జెక్టుల్లో భాగంగా ఉన్నాయి. వారు వాటిని నియమించిన కౌన్సిలర్ల సహాయంతో నిర్వహించేవారు. కానీ శాసన సభ కాదు.

**అదనపు సమాచారం**
**భారత ప్రభుత్వ చట్టం–1935**
**లక్ష్యం:** భారతదేశ పాలన కోసం మరిన్ని నిబంధనలను రూపొందించడం
**ప్రాదేశిక పరిధి:** ప్రత్యక్ష బ్రిటిష్ నియంత్రణలో ఉన్న భూభాగాలకు వర్తిస్తుంది
**అమలు చేసింది:** యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్
**రాయల్ ఆమోదం:** 1935, జూలై 24
**ప్రారంభం:** 1937, ఏప్రిల్ 1
**స్థితి:** భారతదేశంలో 1950, జనవరి 26న రద్దు చేయబడింది
**నేపథ్యం:** ఈ చట్టం భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందన. ఇది సైమన్ కమిషన్ నివేదిక, రౌండ్ టేబుల్ సమావేశాల సిఫారసులు, 1933 నాటి శ్వేతపత్రం, జాయింట్ సెలెక్ట్ కమిటీల నివేదిక ఆధారంగా రూపొందించబడింది.

**ముఖ్య లక్షణాలు**
**ఆల్ ఇండియా ఫెడరేషన్:** బ్రిటిష్ ఇండియన్ ప్రావిన్సులు, రాచరిక రాష్ట్రాలతో కూడిన సమాఖ్యను ప్రతిపాదించారు. అయితే రాచరిక రాష్ట్రాల నుంచి మద్దతు లేకపోవడం వల్ల ఇది ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదు.
**అధికారాల విభజన:** కేంద్ర, ప్రావిన్సుల మధ్య మూడు జాబితాల ద్వారా అధికారాలు విభజించారు. సమాఖ్య జాబితా, ప్రాంతీయ జాబితా, ఉమ్మడి జాబితా. అవశేష అధికారాలు వైస్రాయ్‌కి అప్పగించారు.
**ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి:** ప్రాంతీయ స్వయం ప్రతిపత్తిని ప్రవేశపెట్టారు. ప్రాంతీయ స్థాయిలో డయార్కీని రద్దు చేశారు. ప్రాంతీయ శాసనసభలకు బాధ్యత వహించే మంత్రుల సలహా మేరకు గవర్నర్లు వ్యవహరించాలి.
**కేంద్రంలో డయార్కీ:** ఫెడరల్ సబ్జెక్టులు, రిజర్వ్ చేసిన, బదిలీ చేసిన సబ్జెక్టులుగా విభజించారు. రిజర్వు చేసిన సబ్జెక్టులు గవర్నర్ జనరల్‌తో నియంత్రించబడతాయి. బదిలీ చేసిన సబ్జెక్టులను గవర్నర్ జనరల్ తన మంత్రి మండలితో నిర్వహించేవారు.
**ద్విసభ శాసనసభ:** 11 ప్రావిన్సులలో ఆరింటిలో శాసన మండలి, అసెంబ్లీలతో ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.
**ఫెడరల్ కోర్టు:** 1937లో ఫెడరల్ కోర్టును స్థాపించారు. ఇది 1950లో భారత సుప్రీంకోర్టు స్థాపన వరకు పనిచేసింది.
**ఫ్రాంచైజీ:** ఫ్రాంచైజీని విస్తరించారు. జనాభాలో 10–14% మంది ఓటు వేయడానికి వీలు కల్పించారు.
**పునర్వ్యవస్థీకరణ:** భారతదేశం నుంచి బర్మాను విడదీయడం, బొంబాయి ప్రెసిడెన్సీ నుంచి సింధ్ వంటి ప్రావిన్సుల పునర్వ్యవస్థీకరణ కూడా ఇందులో ఉంది.

**ప్రాముఖ్యత**
- భారతదేశంలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం కోసం ఒక ముఖ్యమైన అడుగుగా గుర్తించారు. స్వతంత్ర భారతదేశ భవిష్యత్తు రాజ్యాంగ ఫ్రేమ్ వర్క్‌కు పునాది వేసింది. కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ భారత రాజ్యాంగ అభివృద్ధిలో ఇది కీలకమైన మైలురాయి.

**13. కింది వాటిలో నాటక రచయిత భాసాకు ఆపాదించిన రచన ఏది?**
ఎ) కావ్యాలంకారం బి) నాట్య శాస్త్రం
సి) మధ్యమ–వ్యాయోగ డి) మహా భాష్య
**సమాధానం : సి**

**వివరణ**
- ప్రఖ్యాత సంస్కృత నాటక రచయిత భాసుడు రచించిన నాటకాల్లో మధ్యమ–వ్యాయోగ ఒకటి. భాసో హాస:–భాసుడు (సరస్వతీదేవి) చిరునవ్వు అనే చాటు శ్లోక భాగం సంస్కృత భాషా పండిత లోకంలో సుప్రసిద్ధం. భాసుడి వర్ణనలు, సంభాషణలు క్లుప్తంగా, పొందికగా ఉంటాయి. అతని రచనలన్నీ ప్రదర్శనకు వీలుగా ఉండేవే. కాళిదాసంతటి ప్రతిభావంతుడు భాసుని రచనా సంవిధానానికి పరవశుడయ్యాడు. అతని మహా ప్రతిభకు ముగ్ధుడై జేజేలు పలికాడు. సంస్కృత శ్రవ్య కావ్య సర్వస్వానికి వాల్మీకి మహర్షి గురుదేవుడైతే, భాస మహాకవి నాటక వాఙ్మయ ప్రపంచానికి ఆచార్యమూర్తి.

**భాసుడి ఇతర నాటకాలు:** స్వప్నవాసవదత్త, దూత వాక్యం, కర్ణ భారం, దూత ఘటోత్కచం, ఊరు భంగం, యజ్ఞ ఫలం మొదలైనవి.
- కావ్యాలంకారం బామహుడు రచించిన సంస్కృత కావ్యశాస్త్రం
- నాట్యశాస్త్రం అనేది భరత ముని రచించిన గ్రంథం. దానికే నాట్య వేదం అని పేరు
- మహా భాష్యం అనేది పతంజలి రచించిన పాణిని అష్టాధ్యాయికి వ్యాఖ్యానం

**14. క్రీ.శ. నాలుగో శతాబ్దం చివరలో చైనాకు వెళ్లిన భారతీయ బౌద్ధ సన్యాసి సంఘభూతి దేనిపై వ్యాఖ్యానం రాసిన రచయిత?**
ఎ) ప్రజ్ఞాపారమిత సూత్రం
బి) విశుద్ధిమగ్గ
సి) సర్వస్తివాద వినయ డి) లలితావిస్తార
**సమాధానం: సి**

**వివరణ**
**సర్వస్తివాద వినయ**
- సర్వస్తివాద వినయ చైనాలో సర్వసాధారణమైన వినయ సంప్రదాయం. సంఘభూతి సర్వస్తివాద వినయానికి వ్యాఖ్యను రచించారు. కాబట్టి ఆప్షన్ సి సరైనది.

**ప్రజ్ఞాపారమిత సూత్రాలు**
- ప్రజ్ఞాపారమిత అనే పదం ప్రజ్ఞ అన్న పదానికి పారమిత పరిపూర్ణత చేరగా ఏర్పడింది. ప్రజ్ఞాపారమిత అనేది మహాయాన బౌద్ధంలో ప్రధానమైన భావన. ఇది ఆచార్య నాగార్జునుడి సిద్ధాంతాలు, రచనలతో ముడిపడి ఉంది. బోధిసత్వుని మార్గంలో ప్రధానమైన అంశాల నుంచి దీని ఆచరణ, అవగాహన స్వీకరించారు. ఎడ్వర్డ్ కోన్జె ప్రకారం ప్రజ్ఞాపారమిత సూత్రాలు 'భారతదేశంలో క్రీ.పూ. 100 నుంచి క్రీ.శ. 600 వరకు రాసిన 40 రచనల సంకలనం.' కొన్ని ప్రజ్ఞాపారమిత సూత్రాలు మహాయాన సూత్రాల్లో అత్యంత ప్రాచీనమైనవిగా గుర్తించారు.

**విశుద్ధిమగ్గ**
- విశుద్ధిమగ్గ థెరవాడ బౌద్ధ మత గొప్ప గ్రంథం. ఇది ఐదో శతాబ్దంలో పాలీలో గొప్ప బౌద్ధ వ్యాఖ్యాత బుద్ధఘోష రాసిన సిద్ధాంతం, ధ్యాన సమగ్ర పుస్తకం.
- ఇది బౌద్ధ అభిదమ్మ తత్వశాస్త్ర వివరణాత్మక విషయాలను అందిస్తుంది. బుద్ధఘోష మగధ రాజ్యం నుంచి శ్రీలంకను సందర్శించి అక్కడ స్థిరపడ్డాడు.

**లలిత విస్తార**
- లలితవిస్తారా సూత్రం అనేది సంస్కృత మహాయాన బౌద్ధ సూత్రం. ఇది గౌతమ బుద్ధుడు తుషిత నుంచి వచ్చిన సమయం నుంచి వారణాసి సమీపంలోని సారనాథ్ వద్ద జింకల పార్కులో అతని మొదటి ఉపన్యాసం వరకు అతని కథను చెబుతుంది.
- **అభిదమ్మ పిటిక:** బౌద్ధులు వృద్ధి చేసిన అధిభౌతిక, మనస్తత్వ విజ్ఞానం ఇందులో సంకలనం చేశారు. ఈ త్రిపిటకాలన్నీ పాలీ భాషలోనే ఉన్నాయి. క్రీస్తు శకం ఒకటో శతాబ్దంలో ఆవిర్భవించిన 'మహాయానం' సంస్కృత భాషను స్వీకరించింది. మహాయానం 'వైపల్య సూత్రాలు' పేరిట కొంత సాహిత్యాన్ని సృష్టించింది. అందులో ముఖ్యమైనవి & అష్ట సహస్రిక ప్రజ్ఞా పారమిత, సద్ధర్మ పుండరీక, లలిత విస్తార.

**15. యునెస్కో విడుదల చేసిన ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చిన కింది వాటిని పరిశీలించండి.**
1. శాంతినికేతన్
2. రాణీ–కి–వావ్
3. హోయసల పవిత్ర బృందాలు
4. బుద్ధగయలో మహాబోధి ఆలయ సముదాయం

2023లో పైన పేర్కొన్న ఎన్నింటిని జాబితాలో చేర్చారు?
ఎ) ఒకటి బి) రెండు మాత్రమే
సి) కేవలం మూడు డి) మొత్తం నాలుగు
**సమాధానం: బి**

**వివరణ**
**శాంతినికేతన్ :** 2023లో యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. ఇది భారతదేశంలోని పశ్చిమ బెంగాల్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన సాంస్కృతిక, విద్యాపరమైన ప్రాముఖ్యత కోసం గుర్తించారు.
- రాణీ–కి–వావ్ 2014లో యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. భారతదేశంలోని గుజరాత్‌లోని ఈ స్టెప్‌వెల్ దాని నిర్మాణ, కళాత్మక నైపుణ్యానికి ప్రసిద్ధి చెందింది.
- 2023లో హోయసల పవిత్ర బృందాలు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చబడ్డాయి.
- బుద్ధగయలోని మహాబోధి ఆలయ సముదాయం 2002లో యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. భారతదేశంలోని బీహార్‌లోని ఈ ప్రదేశం బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశంగా గుర్తించారు.

**అదనపు సమాచారం**
శాంతినికేతన్
- పశ్చిమ బెంగాల్‌లో 1901లో రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించారు.

**రాణీ–కి–వావ్**
- భారతదేశంలోని గుజరాత్‌లోని పఠాన్‌లో ఉంది. 11వ శతాబ్దంలో భీమ రాజు, రాణి ఉదయమతి స్మారక చిహ్నంగా నిర్మించారు. ఏడు స్థాయిల మెట్లు, మతపరమైన, పౌరాణిక, లౌకిక ఇతివృత్తాలను వర్ణించే 1,500 కంటే ఎక్కువ శిల్పాలకు ప్రసిద్ధి చెందింది.

**హోయసల పవిత్ర బృందాలు**
- మూడు ప్రధాన ఆలయాలను కలిగి ఉంది: బేలూరులోని చెన్నకేశవ ఆలయం, హాళేబీడులోని హోయసలేశ్వర ఆలయం, సోమనాథపురలోని కేశవ ఆలయం.
- 12–13 శతాబ్దాల్లో హోయసల రాజులు నిర్మించారు. రాతి శిల్పాలు, వివిధ భారతీయ ఆలయ సంప్రదాయాలను మిళితం చేసే ప్రత్యేకమైన నిర్మాణ శైలికి ప్రసిద్ధి చెందింది.
- బుద్ధగయలోని మహాబోధి ఆలయ సముదాయం
- భారతదేశంలోని బీహార్‌లో ఉంది. 2,500 సంవత్సరాల క్రితం బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన ప్రదేశాన్ని సూచిస్తుంది.

**16. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం, పార్లమెంటు రాజ్యాంగంలోని ఏవైనా నిబంధనలను ఈ విధంగా సవరించవచ్చు.**
1. అదనంగా చేర్చడం (Addition)
2. మార్చడం/సవరించడం (Variation– వైవిధ్యం)
3. రద్దు చేయడం (Repeal)

**కింది వాటిలో సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) 1, 2, 3
**సమాధానం: డి**

**వివరణ**
- భారత రాజ్యాంగంలోని 368వ అధికరణం ఏదైనా నిబంధనను చేర్చడం, మార్చడం లేదా రద్దు చేయడం ద్వారా రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని పార్లమెంట్‌కు ఇస్తుంది.
- పార్లమెంటు కింది విధంగా చేయగలదు.
- రాజ్యాంగంలో కొత్త నిబంధనలను చేర్చడం
- ఇప్పటికే ఉన్న నిబంధనలను మార్చడం లేదా సవరించడం
- రాజ్యాంగంలోని నిబంధనలను రద్దు చేయడం లేదా తొలగించడం

**17. కింది దేశాలను పరిశీలించండి.**
1. ఇటలీ 2. జపాన్ 3. నైజీరియా
4. దక్షిణ కొరియా 5. దక్షిణాఫ్రికా
- పైన పేర్కొన్న దేశాల్లో తక్కువ జనన రేట్లు, లేదా వృద్ధాప్య జనాభా లేదా క్షీణిస్తున్న జనాభా గురించి మీడియాలో తరచుగా ప్రస్తావించబడుతున్న దేశాలు ఏమిటి?

ఎ) 1, 2, 4 బి) 1, 3, 5
సి) 2, 4 డి) 3, 5
**సమాధానం: ఎ**

**వివరణ**
- జపాన్ ప్రపంచంలోనే అత్యధికంగా వృద్ధాప్య జనాభాను కలిగి ఉంది. చాలా సంవత్సరాలుగా తగ్గుతున్న జననాల రేటును ఎదుర్కొంటుంది.
- దక్షిణ కొరియా కూడా ప్రపంచంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటును కలిగి ఉంది. వేగంగా వృద్ధాప్యానికి గురవుతుంది.
- ఇటలీ కూడా తక్కువ జనన రేటు, వృద్ధాప్య జనాభాను కలిగి ఉంది. మరోవైపు నైజీరియా, దక్షిణాఫ్రికా సాపేక్షంగా యువ జనాభా, అధిక జననాల రేటును కలిగి ఉన్నాయి.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### బీఐఎస్‌లో...
**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** స్టాండర్డ్ ప్రమోషన్ కన్సల్టెంట్స్
- **అర్హతలు:** ఎంబీఏ (మార్కెటింగ్) లేదా ఎంఎస్‌డబ్ల్యూతోపాటు అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 13
- **వెబ్‌సైట్:** www.bis.gov.in

### పీఎన్‌బీలో...
**పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** ఎస్‌వోసీ మేనేజర్, ఫైర్‌వాల్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, నెట్‌వర్క్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, ఎండ్‌పాయింట్ సెక్యూరిటీ ఇంజినీర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 19
- **వెబ్‌సైట్:** www.pnbindia.in

### హైదరాబాద్ సీడాక్‌లో..
**హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్/ప్రోగ్రామ్ మేనేజర్, ప్రాజెక్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** సైబర్ సెక్యూరిటీ, వీఎల్‌ఎస్‌ఐ డిజైన్, వెబ్ డెవలప్‌మెంట్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 16
- **వెబ్‌సైట్:** https://careers.cdac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ ప్రత్యేకం : ఉద్యమ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సార్క్ కూటమి ఏ నగరంలో ఏర్పాటు చేశారు?

**డీఎస్సీ, ఎస్‌జీటీ ప్రత్యేకం ప్రాక్టీస్ టెస్ట్**



**జీకే, కరెంట్ అఫైర్స్**

1. UNHCR ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) న్యూయార్క్ 2) రోమ్
3) జెనీవా 4) లండన్
2. కింది వాటిలో మిలిటరీ సంస్థ ఏది?
1) నాటో 2) ఎన్‌ఏఎఫ్‌టీఏ
3) ఈఈసీ 4) ఆసియన్
3. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) పారిస్ 2) న్యూయార్క్
3) ది హేగ్ 4) జెనీవా
4. ఐక్యరాజ్య సమితిని ఏ నగరంలో స్థాపించారు?
1) మాస్కో – రష్యా
2) లండన్ – ఇంగ్లండ్
3) పారిస్ – ఫ్రాన్స్
4) శాన్‌ఫ్రాన్సిస్కో – అమెరికా
5. ఐక్యరాజ్య సమితి తొలి సెక్రటరీ జనరల్ ఎవరు?
1) డాగ్ హమ్మర్ జోల్డ్
2) యు థాంట్
3) ట్రిగ్వే లీ 4) కుర్ట్ వాల్డీమ్
6. ఏ నగరంలో జరిగిన అలీనోద్యమ సమావేశం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని విస్తరించాలని డిమాండ్ చేసింది?
1) టెహ్రాన్ 2) కైరో
3) హరారే 4) జకర్తా
7. సార్క్ (SAARC) కూటమిలో సభ్యదేశం కానిది గుర్తించండి.
1) శ్రీలంక 2) మయన్మార్
3) మాల్దీవులు 4) భూటాన్
8. 1992లో మొదటిసారి భద్రతామండలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) న్యూయార్క్ 2) పారిస్
3) జెనీవా 4) లండన్
9. జీ–7 కూటమిలో సభ్యత్వం లేని దేశం?
1) జపాన్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) ఇటలీ
10. కింది వాటిలో ఐక్యరాజ్య సమితితో సంబంధం లేని సంస్థ ఏది?
1) ప్రపంచ ఆరోగ్య సంస్థ
2) ఆహార, వ్యవసాయ సంస్థ
3) అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ
4) అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ
11. జీ–15 కూటమి అనేది వేటిని కలిగి ఉంది?
1) అభివృద్ధి చెందుతున్న దేశాలు
2) అలీనోద్యమ దేశాలు
3) అభివృద్ధి చెందిన దేశాలు
4) కంపెనీలు
12. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీని స్థాపించిన సంవత్సరం?
1) 1932 2) 1920
3) 1945 4) 1890
13. సార్క్ కూటమి ఏ నగరంలో ఏర్పాటు చేశారు?
1) న్యూఢిల్లీ 2) జెనీవా
3) ఢాకా 4) థింపూ
14. ఐక్యరాజ్య సమితి ప్రధాన అంగాల్లో ప్రస్తుతం తన కార్యకలాపాలను నిలిపిన సంస్థను గుర్తించండి.
1) ధర్మకర్తృత్వ మండలి
2) సచివాలయం
3) అంతర్జాతీయ న్యాయస్థానం
4) ఆర్థిక, సామాజిక మండలి
15. NAFTAలో సభ్యదేశాలను గుర్తించండి.
1) అమెరికా, కెనడా
2) అమెరికా, కెనడా, మెక్సికో
3) కెనడా, మెక్సికో
4) అమెరికా, మెక్సికో
16. 1953లో భారత్ నుంచి ఐక్యరాజ్య సమితి సాధారణ సభ అధ్యక్షులుగా ఎన్నికైన తొలి భారతీయ వ్యక్తి?
1) ఎస్ రాధాకృష్ణన్
2) గోపాలస్వామి అయ్యంగార్
3) వీకే కృష్ణమీనన్
4) విజయలక్ష్మీ పండిట్

**పీఐఈ కంటెంట్**

17. కింది వాటిలో విద్యారంగ సమస్యలను గుర్తించడానికి నియమించిన కమిటీ?
1) ఉడ్స్ డిస్పాచ్ 2) హర్టాగ్ కమిటీ
3) సార్జంట్ కమిటీ 4) శాడ్లర్ కమిటీ
18. కింది వాటిలో హంటర్ కమిషన్ సూచన కానిది?
1) ప్రాథమిక విద్యను మాతృభాషలో బోధించడం
2) ప్రాథమిక విద్య స్థాయిలో వ్యవసాయం, క్షేత్ర గణితం
3) ప్రాథమిక విద్యను అందరికి ఉచితంగా అందించాలి
4) ప్రాథమిక విద్య బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి
19. కింది వాటిలో ఉడ్స్ డిస్పాచ్ నివేదిక అనంతర ఫలితం కానిది?
1) విశ్వవిద్యాలయాల స్థాపన
2) రాష్ట్ర విద్యాబోర్డు ఏర్పాటు
3) కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు
4) మహిళలకు ఉన్నత విద్య సౌకర్యం
20. కింది వాటిలో సరికాని జత?
1) హర్టాగ్ కమిటీ – 1929
2) హంటర్ కమిషన్ – 1882
3) శాడ్లర్ కమిషన్ – 1917
4) థామస్ రాలీ కమిషన్ – 1904
21. కింది వాటిలో సార్జంట్ కమిటీ సిఫారసు కానిది?
1) ఎంప్లాయ్‌మెంట్ బ్యూరోల స్థాపన
2) సాంఘిక, వినోద కార్యక్రమాల ఏర్పాటు
3) గ్రంథాలయాలను స్థాపించడం
4) బాలిక విద్యను ప్రోత్సహించడం
22. కింది వాటిలో ఉడ్స్ డిస్పాచ్ సిఫారసు కానిది?
1) రాష్ట్రాల్లో విద్యా బోర్డులు
2) తటస్థ మత విధానం
3) గ్రాంట్ ఇన్ ఎయిడ్
4) జిల్లా విద్యా బోర్డులు
23. హర్టాగ్ కమిటీతో సంబంధం లేని అంశం?
1) అందరికీ ఉచిత విద్య అందించడం
2) ప్రాథమిక విద్య కోర్సు 5 సం.లు ఉండటం
3) విద్య నాణ్యతను మెరుగుపరచడం
4) విద్య పర్యవేక్షకులను నియమించడం
24. శాడ్లర్ కమిషన్ గురించి సరికానిది?
1) 1917లో నియామకం
2) శాడ్లర్ భారతదేశ విద్య సలహాదారుడు
3) కలకత్తా విశ్వవిద్యాలయ కమిషన్ పేరు
4) చేమ్స్‌ఫర్డ్ కాలంలో నియామకం
25. ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యలో వైయక్తిక విద్యాపథకం/ కార్యక్రమంలోని దశల క్రమం?
1) బోధించే దశ, సూచన దశ, నిర్ధారణ దశ
2) సూచన దశ, బోధించే దశ, నిర్ధారణ దశ
3) నిర్ధారణ దశ, సూచన దశ, బోధించే దశ
4) సూచన దశ, నిర్ధారణ దశ, బోధించే దశ
26. డిస్ గ్రాఫియా దేనికి సంబంధించింది?
1) గణన లోపం 2) పఠన లోపం
3) లేఖన లోపం
4) భాషణ – భాషా లోపం
27. 'త్వరణం' ఎవరికి చెందిన విద్యా కార్యక్రమం?
1) బుద్ధిమాంద్యులైన పిల్లలు
2) ప్రతిభావంతులైన పిల్లలు
3) శ్రవణ వైకల్యం ఉన్న పిల్లలు
4) అభ్యసన వైకల్యం ఉన్న పిల్లలు
28. కాళ్లు, చేతులు, భుజాలు, నోరు, ఇతర భాగాల్లో అసంకల్పిత కదలికలతో ఏర్పడే సమస్యాత్మక పరిస్థితి?
1) అటాక్సియా 2) స్పాస్టిసిటీ
3) ఎథిటోసిస్ 4) అనమ్యత
29. కింది వాటిలో ఒకటి బుద్ధిమాంద్యత గల వారి విద్యావిధానానికి సంబంధించింది కాదు?
1) ఆదర్శ పాఠశాలలు
2) ఆశ్రమ పాఠశాలలు
3) ప్రత్యేక పాఠశాలలు 4) గృహ శిక్షణ
30. బుద్ధిమాంద్యుల విద్యలో పునర్బలనంతో సంబంధం లేనిది?
1) క్రమీణ ఆస్థిత్వం 2) ఆకృతీకరణ
3) గొలుసు విధానం 4) త్వరణం

**తెలుగు కంటెంట్**

31. 6వ తరగతి వాచకం పేరు?
1) సింగిడి–1 2) నవవసంతం–6
3) నవవసంతం–1 4) జాబిలి – 6
32. 'కీసా' అంటే ?
1) ఒట్టు 2) గంప
3) జేబు 4) బెత్తం
33. 'అభినందన' పాఠంతో సంబంధం ఉన్న రచయిత?
1) గోనబుద్ధారెడ్డి
2) పొట్లపల్లి రామారావు
3) వానమామలై వరదాచార్యులు
4) శేషం లక్ష్మీనారాయణాచార్యులు
34. 'వచన కవిత' ప్రక్రియకు చెందిన పాఠం?
1) పోతన బాల్యం 2) ఉడుత సాయం
3) చీమల బారు 4) అభినందన
35. గండభేరుండ పక్షి?
1) నాలుగు తలల పక్షి
2) ఐదు తలల పక్షి
3) రెండు తలల పక్షి
4) మూడు తలల పక్షి
36. విశ్వకర్మ అంశతో పుట్టిన ఒక వానరుడు ఎవరు?
1) సుగ్రీవుడు 2) వాలి
3) హనుమంతుడు 4) నలుడు
37. కింది వాటిలో ప్రకృతి పదం?
1) అమ్మ 2) అడవి
3) అంబ 4) పుడమి
38. మండూకం, భేకం, దద్దురం అనే పదాలకు సరైన సమానార్థక పదం?
1) కపి 2) ఉదధి
3) కప్ప 4) బావుటా
39. 'శుక్తి' పదానికి సరైన అర్థం?
1) రాయి 2) బలం
3) చెమట 4) ముత్యపుచిప్ప
40. 'విరించి' అనే పదానికి అర్థం?
1) వరిపొట్టు 2) దారిద్ర్యం
3) కష్టం 4) బ్రహ్మ
41. 'ఆడమ్స్ బ్రిడ్జి' అనే పేరుగల వారధి?
1) అర్జున వారధి 2) రామవారధి
3) కన్యా వారధి
4) నాగార్జున సాగర్
42. 'అజ్ఞాతవాసం' అంటే?
1) 12 సం.ల వనవాసం ఒక సంవత్సరం వనవాసం
2) 14 సం.ల వనవాసం
3) 12 సం.ల వనవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం
4) 13 సం.ల అజ్ఞాతవాసం
43. కింది వారిలో ఎవరు రాసిన విమర్శనాత్మక వ్యాసాలు దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి 'స్రవంతి పత్రికలో' ప్రచురించారు?
1) డా. పల్లా దుర్గయ్య
2) పొట్లపల్లి రామారావు
3) చిన్నయ సూరి
4) శేషం లక్ష్మీనారాయణ
44. సర్వభారతి అనే గేయ సంకలనం ఎవరిది?
1) సుద్దాల హనుమంతు
2) పొట్లపల్లి రామారావు
3) పల్లా దుర్గయ్య
4) శేషం లక్ష్మీనారాయణాచార్యులు
45. 16వ శతాబ్దంలో ప్రబంధ వాఙ్మయం– ద్వికాసం అనే అంశంపై పరిశోధన చేసినవారు?
1) పొట్లపల్లి రామారావు
2) పల్లాదుర్గయ్య
3) శేషం లక్ష్మీనారాయణాచార్యులు
4) చిన్నయ సూరి
46. 'స్నేహబంధం' పాఠంలో మంథరం అంటే?
1) కాకి 2) ఎలుక
3) తాబేలు 4) జింక
47. చింతాకు అనే పదంలోని సంధి?
1) సవర్ణదీర్ఘసంధి 2) అత్వ సంధి
3) గుణసంధి 4) ఉత్వసంధి
48. గ్రాంథిక భాషలో ప్రాధాన్యం ఉన్న ఉభయ అక్షరం?
1) పూర్ణబిందువు 2) విసర్గ
3) అర్ధబిందువు 4) బిందువు
49. కుర్క్యాల శాసనం వేయించినవారు?
1) రాజరాజ నరేంద్రుడు
2) వేములవాడ చాళుక్యరాజు రెండవ అరికేసరి
3) జినవల్లభుడు 4) భద్రభూపతి
50. వేమన శతకం మకుటం?
1) పదమకుటం 2) అర్ధపాద మకుటం
3) ద్విపాద మకుటం 4) ఏకపాద మకుటం

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.4 | 4.4 |
| 5.3 | 6.4 | 7.2 | 8.1 |
| 9.2 | 10.3 | 11.1 | 12.2 |
| 13.3 | 14.1 | 15.2 | 16.4 |
| 17.2 | 18.3 | 19.3 | 20.4 |
| 21.4 | 22.4 | 23.4 | 24.2 |
| 25.4 | 26.3 | 27.2 | 28.3 |
| 29.1 | 30.4 | 31.3 | 32.3 |
| 33.4 | 34.3 | 35.3 | 36.4 |
| 37.3 | 38.3 | 39.4 | 40.4 |
| 41.2 | 42.3 | 43.4 | 44.4 |
| 45.2 | 46.3 | 47.2 | 48.3 |
| 49.3 | 50.4 | | |

ప్రాక్టీస్ బిట్స్ రూపొందించిన వారు
జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ – తాన్నరవి
పీఐఈ – దుర్గాప్రసాద్
తెలుగు – వేణుగోపాల్
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్